

# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చరిత్ర

- జి. వెంకట రామారావు





# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చరిత్ర

Price : Rs. 250-00

# విషయసూచిక

## PART - I

| | | |
|---|---|---|
| 1. | కాంగ్రెస్ జననం | 3 |
| 2. | వందేమాతర ఉద్యమం | 10 |
| 3. | హోంరూల్ ఉద్యమం | 17 |
| 4. | కాకినాడ కాంగ్రెస్ సభలు | 19 |
| 5. | రౌలత్ చట్టం | 22 |
| 6. | జలియన్ వాలాబాగ్ దురంతం | 24 |
| 7. | అల్లూరి సీతారామరాజు | 28 |
| 8. | సహాయ నిరాకరణం | 31 |
| 9. | జాతీయ పతాకం–పింగళి వెంకయ్య | 34 |
| 10. | చీరాల–పేరాల ఉద్యమం | 36 |
| 11. | పెదనందిపాడు మహోద్యమం | 38 |
| 12. | ఎ. పల్నాడు పుల్లరి సత్యాగ్రహం | 42 |
| | బి. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఆవిర్భావం | 45 |
| 13. | ఆంధ్ర మహాసభలు | 48 |
| 14. | మద్రాసుపై ఆంధ్రుల హక్కు | 57 |
| 15. | జస్టిస్ పార్టీ మంత్రివర్గాలు | 59 |
| 16. | లాహోర్ కాంగ్రెస్ – నెహ్రూ నాయకత్వం | 65 |
| 17. | ఉప్పు సత్యాగ్రహం | 68 |
| 18. | సైమన్ కమీషన్ | 71 |
| 19. | రాజాజీ మంత్రివర్గం | 74 |
| 20. | క్విట్ ఇండియా ఉద్యమం | 76 |
| 21. | అజాద్ హింద్ ప్రభుత్వం | 78 |

22. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో ప్రకాశం మంత్రి వర్గం 82
23. నాయకత్రయం 89
24. ప్రథమ సార్వత్రిక ఎన్నికలు 93
25. అస్పృశ్యతా నిర్మూలన 97
26. రాష్ట్ర నిర్మాణం 99
27. ప్రథమాంధ్ర మంత్రివర్గం 108
28. గోపాలరెడ్డి మంత్రివర్గం 112
29. సంఘ సంస్కరణోద్యమాలు 115

## PART - II

1. కోటి రతనాల వీణ 121
2. నిజాం ప్రభువుల చరిత్ర 124
3. ఏడవ నిజాం: మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహదూర్ 135
4. ఆంధ్ర జన సంఘం 144
5. ఆంధ్ర మహాసభలు 150
6. గ్రంథాలయాలు 158
7. జాగీర్దారీ విధానం 167
8. శాసనసభ నిర్మాణం, నిర్వహణ 171
9. రంగం మీద బహదూర్ జంగ్ 173
10. ఆర్య సమాజము 178
11. ముల్కీ ఉద్యమం-పూర్వాపరాలు 181
12. తెలంగాణాలో స్వాతంత్ర్యోద్యమాలు 186
13. మహాత్ముని పర్యటనలు 191
14. స్టేట్ కాంగ్రెస్ పోరాటాలు 195
15. పరిటాల ప్రజా ఉద్యమం 204

16. తుదిపోరాటం–పోలీసు చర్య 206
17. కమ్యూనిస్టుల సాయుధ పోరాటం 209
18. సైనిక, సివిల్ ప్రభుత్వాలు 212
19. బూర్గుల రామకృష్ణారావు మంత్రివర్గం 219
20. హైదరాబాద్‌లో కాంగ్రెస్ మహాసభలు 226
21. భాషా రాష్ట్రాల ఆందోళన – దాని ప్రారంభదశ 228
22. ప్రత్యేక, సమైఖ్య రాష్ట్ర వాదనలు 233
23. తెలంగాణా రక్షణలు 247
24. భూదానోద్యమం 250

## PART - III

1. ఆంధ్రప్రదేశ్ అవతరణ – సంజీవరెడ్డి పాలన 255
2. ముఖ్యమంత్రిగా సంజీవయ్య 270
3. సంజీవరెడ్డి రెండవ మంత్రివర్గం 278
4. బ్రహ్మానందీయం 281
5. ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ 284
6. తెలంగాణా ఉద్యమం 295
7. పి.వి.పాలన 301
8. జలగం వెంగళరావు పాలన 310
9. కేంద్రంలో జనతా ప్రభుత్వపు మూణ్ణాళ్ళ ముచ్చట 316
10. ఆరవ శాసన సభ ఎన్నికలు 322
11. రాష్ట్ర రథసారధి: డా॥ ఎం. చెన్నారెడ్డి 326
12. 'గరీబోళ్ళ' బిడ్డ – టి. అంజయ్య 331
13. ప్రత్యామ్నాయ రూపంలో తెలుగు దేశం పార్టీ 336
14. 'నెదెండ్ల' వైభవం 341

| | | |
|---|---|---|
| 15. | ఓటమి దశలో ఎన్టీఆర్ | 344 |
| 16. | ముగ్గురు ముఖ్యమంత్రులు | 348 |
| 17. | తిరుపతి ప్లీనరీ | 361 |
| 18. | ఎన్టీఆర్ పతనం | 367 |
| 19. | అధికార పీఠంపై చంద్రబాబు నాయుడు | 368 |
| 20. | 'తెలుగుదేశం' పరాజయం | 380 |
| 21. | జననేత డా॥ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి | 384 |
| 22. | కె. రోశయ్య | 393 |
| 23. | ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి | 397 |
| 24. | ఉప ఎన్నికలు | 399 |
| 25. | పి.సి.సి. అధ్యక్షులు | 400 |
| | లోక్‌సభ ఎన్నికలు | 417 |

# PART – I

# 1. కాంగ్రెసు జననం

## నేపథ్యం :

భారతదేశంలో ప్రత్యక్షంగా వ్యాపార సంబంధాలను ఏర్పాటు చేసుకొని, ఈ దేశపు తీరాలలో వలసలు నెలకొల్పిన యూరోపియన్ జాతులలో పోర్చుగీసువారు మొదటివారు. పోర్చుగీసు వారిని అనుసరించి వరుసగా డచ్‌వారు, ఇంగ్లీషువారు, డేన్లు, ఫ్రెంచ్‌వారు భారతదేశంలో ప్రవేశించారు. అయితే, వాణిజ్యంలో కంటే మతాంతీకరణలోనే పోర్చుగీసువారు ఎక్కువగా ఆసక్తి ప్రదర్శిస్తూ వచ్చారు. పశ్చిమ కోస్తాలో ఏర్పాటు చేసుకున్న కొన్ని స్థావరాలను దాటి లోపలికివారు ఎక్కువదూరం వ్యాపించలేకపోయారు. డేన్లు, డచ్చివారు కూడా తమ కార్యరంగాన్ని విస్తృతపరచుకోలేకపోయారు. కాగా, భారతదేశపు వాణిజ్యాన్ని చేజిక్కించుకోవడానికి అటు ఇంగ్లీషువారు, ఇటు ఫ్రెంచ్‌వారి మధ్య తీవ్రమైన పోటీ దాదాపు రెండు దశాబ్దాలపాటు జరిగింది. మైసూరు రాజ్యంలో కొంతవరకు స్థానం పొంది, తద్వారా తమ అధికారాన్ని పెంచుకోలదలచుకున్న ఫ్రెంచ్‌వారికి 18వ శతాబ్దంలో పరాజయం కలిగింది. మాషే, కరైకల్, పుదుచ్చేరి, యానాం, చంద్రనగర్‌లలో మాత్రమే ఫ్రెంచ్‌వారికి వలసలు మిగిలాయి. గోవా ఒక్కటే పోర్చుగల్ ఆధీనంలో మిగిలింది. హాలెండ్‌కు ఏదీ దక్కలేదు.

1757వ సంవత్సరంలో జరిగిన ప్లాసీ యుద్ధంలో బెంగాల్‌లో భారతీయులు ప్రప్రథమంగా బ్రిటిషువారి సైన్యాల నుండి ఓటమి చెందిన నాటినుంచి, ఒక వంద సంవత్సరాల వరకు ఎక్కడో ఒకచోట వారితో తీవ్రమైన పోరాటాలు జరుపుతూనే వచ్చారు. ఆ కాలపు చరిత్రను పరిశీలిస్తే అద్వితీయమైన త్యాగం, సాటిలేని ధైర్యసాహసాలు ప్రదర్శించిన స్వాతంత్ర్య సమర ఘట్టాలు మనల్ని ఎంతో ఉత్తేజితం చేస్తాయి. బెంగాల్‌లో సిరాజుద్దౌలా, మోహన్‌లాల్, దక్షిణ దేశంలో హైదరలీ, టిప్పు సుల్తాన్, వేలుతంబి ప్రభృతులు, మహారాష్ట్రలో బాజీరావు పీష్వా, అప్పా సాహెబ్ భోంస్లే, ఔద్ బేగమ్‌లు,

పంజాబులో సర్దార్ శ్యాంసింగ్ అటారీవాలా, ఝాన్సీ లక్ష్మీబాయి, తాంతియాతోపే, మహారాజా కున్వర్‌సింగ్, నానాసాహెబ్ మొదలైనవారి శౌర్యసాహసాలు సువర్ణాక్షరాలతో వ్రాయబడిన ఘట్టాలు. ఈ తిరుగుబాట్లను బ్రిటిష్‌వారు అణచివేయగలిగారంటే దానికి ప్రధాన కారణం భారతీయులలో వున్న అనైక్యత. 1850లో చేసిన ఒక అంచనా ప్రకారం భారతీయుని సగటు ఆదాయం రోజుకి రెండు పెన్నీలు (రెండు అణాలు) అని వెల్లడైంది. 1882 నాటికి ఇది ఒకటిన్నర పెన్నీలకు (9 పైసలు) తగ్గిపోయింది. భారతీయులు తమ ఆదాయంలోని మూడోవంతు భాగాన్ని బ్రిటిషు ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించేవారు. గంజి త్రాగి బ్రతికే గర్భదరిద్రులు కూడా ఉప్పు పన్ను చెల్లించవలసి వచ్చేది.

మొగల్ చక్రవర్తుల కాలం నాటినుండి సర్కారు జిల్లాలు జమీందార్ల పాలనలో ఉండిపోయాయి. ఈ విధానాన్ని ఈస్టిండియా కంపెనీ, ఆ తరువాత అధికారం స్వీకరించిన బ్రిటిష్ ప్రభుత్వం కొనసాగించింది. కంపెనీవారి పరిపాలనలో జాగీర్దార్లు, అమీన్‌దార్లు పలురకాల పన్నుల ద్వారా ప్రజలను పీడించుకు తినేవారు. రైతులు పండించే ధాన్యంలో మూడింట రెండు వంతులు పల్లపు పంటలపైన, మూడింట ఒక వంతు మెట్ట పంటలపైనా విధించసాగారు. దీనితోపాటు వారిచ్చే రుణాలపై 40 నుండి 50 శాతం వరకు వడ్డీ విధించేవారు. ఇండ్లపైన, వస్త్రాల పైన, వ్యవసాయ పనిముట్ల పైన, నిత్యావసర వస్తువులు విక్రయించే వ్యాపారుల పైన అమితమైన పన్నులు విధించేవారు. ఈ కారణంగా సాధారణ ప్రజల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా తయారైంది.

ఆనాడు ఉత్తర సర్కార్లు యావత్తూ వేర్వేరు పెద్ద పెద్ద జమీందార్ల ఆధీనంలో ఉండేవి. ప్రతి జమీందారు జమీ భూములపై శిస్తు వసూలు అధికారమే గాక వారి సర్వాధికారం కలిగిన హవేలీ భూములుండేవి. ఆ భూములు పట్టణాలకు, నగరాలకు సమీపంలో ఉండేవి. ఆనాడు ప్రతిభావంతులైన జమీందార్లలో పిఠాపురం, పోలవరం, పెద్దాపురం, విజయనగరం, రంప, తోటపల్లి, జిస్దంగి జమీందార్లు ముఖ్యులు. స్వాతంత్ర్యం వచ్చేనాటికి ఆంధ్ర ప్రాంతంలో రైత్వారీ విధానం క్రింద నూటికి 60వ వంతుల విస్తీర్ణం ఉండగా 40 వంతుల విస్తీర్ణం జమీందారీ, మొఖాసావారీ, ఈనందారీ, ముఠాదారీ విధానం క్రింద ఉండేది.

జమీందార్లు కేవలం శిస్తు వసూలుదార్లే అయినా ఆచరణలో అడవులపైన, బంజరు భూములపైన, సాగు చేయని భూములపైన, నీటి వనరులపైన పెత్తనం చెలాయించేవారు. శిస్తులను విపరీతంగా పెంచి అనేక అక్రమ వసూళ్ళు సాగించేవారు. ఎస్టేట్లలో సరి

అయిన భూముల రికార్డులు ఉండేవి కావు. నీటి వనరుల అభివృద్ధిని గురించి జమీందార్లు పట్టించుకోనందున ఈ ప్రాంతాలలో వ్యవసాయం వెనుకబడి ఉండేది. ఏ కొద్దిమందినో మినహాయిస్తే రైతాంగం మొత్తంమీద ఆర్థికంగా చితికి ఉండేవారు. కొన్ని ఎస్టేట్లలో సర్వే సెటిల్‌మెంట్ జరిగినా మరి కొన్ని ప్రాంతాలలో ఇది జరుగలేదు.

1948లో ఎస్టేట్ల రద్దు చట్టం వచ్చేనాటికి దాదాపు నూటికి యాభై వంతుల ఎస్టేటు ప్రాంతాలలో సర్వే జరుగలేదు. కొన్ని ఎస్టేట్లలో ధాన్యపు శిస్తులుండేవి. వెంకటగిరి మొదలైన కొన్ని ఎస్టేట్లలో రైత్వారీ శిస్తులుండేవి. బావుల క్రింద, ఇతర నీటివనరుల క్రింద ఏడాదిలో ఎన్ని పంటలు పండిస్తే, పండించిన పైరులను బట్టి శిస్తులుండేవి.

రైత్వారీ ప్రాంతాలలో కూడా కొందరు భూస్వాములు వేల ఎకరాల భూఖండాలు కలిగి వుండేవారు. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లాలో రుద్రరాజు రామలింగరాజు కుటుంబం, బోళ్ళ వారి కుటుంబం, మంగిన వారి కుటుంబం, పశ్చిమగోదావరి జిల్లాలో పెనుమత్స వారి కుటుంబం, రాఘవరాజు కుటుంబం, ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్, దొమ్మేటరుగారు వారి కుటుంబాలు, కృష్ణాజిల్లాలో అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య కుటుంబం, రాజా రామన్న కుటుంబం, గుంటూరు జిల్లాలో జాగీర్లమూడి కుప్పుస్వామి గారి కుటుంబం మొదలైన కుటుంబాలు వేలాది ఎకరాల భూమి కలిగి వుండేవి. 1929–33లలో సంభవించిన ఆర్థిక దుస్థితి కాలంలో అప్పుల క్రింద వేలాది ఎకరాల రైతు భూములను పోగొట్టుకున్నారు.

ఆంధ్రప్రాంతంలో కూడా జమీందార్లు, మొఖాసాదారులు, కొందరు పెద్ద భూస్వాములు కూడా రైతులు, వ్యవసాయ కూలీలను వెట్టిచాకిరీకి గురిచేసేవారు. మునుగాల, ముక్త్యాల జమీలలో రైతు పోరాటాలు చరిత్ర కెక్కాయి. ఆంధ్రప్రాంతంలో మొత్తం ఎస్టేట్లు 11,135 కాగా అవన్నీ స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ స్వాధీనంలోకి వచ్చాయి. మొత్తం భూమి రైత్వారీ విధానం క్రిందికి వచ్చింది. ఏతావాతా – ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో భూస్వామ్య విధానం దాదాపు ఒకేరీతిన ఉంది. కానీ ప్రచారం మాత్రం దీనికి భిన్నంగా జరిగింది.

ఆంధ్రప్రాంతంలో ఈనాంల రద్దు చట్టం 1956లో అమలుకు వచ్చింది. వృత్తిదారుల చేతుల్లో ఆ భూములున్నట్లయితే వారికే పట్టాలివ్వబడ్డాయి. ఈవిధంగా 11 లక్షల సర్వీసు మైనరు ఈనాములు రద్దయి, ఆ భూములలో రైత్వారీ శిస్తు విధించబడ్డాయి.

తెలంగాణాలో వృత్తిదారులకు ఎన్ని సం. స్థలపోషణ కిచ్చిన ఇనాములు వేలాది ఎకరాల సంఖ్యలో ఉండినవి. 1954లో బి.రామకృష్ణారావు ప్రభుత్వం ఇనాముల రద్దు

శాసనం తెచ్చింది. తెలంగాణాలోని ఇనాములు నానారకాలుగా ఉండినవి. ఆరాజీమక్తా, ఆరాజీ అగ్రహార్, మద్రాసుక్తా, సేరీ ఇనం, బలూతా ఇనం, నీరడీ ఇనం, ఖిద్మతీ ఇనాం వగైరా.

ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రప్రాంతం వివక్షకు గురి అయింది. అప్పటి మద్రాసు ప్రభుత్వం తమిళనాడులోని మధురై, కోయంబత్తూరు ప్రాంతాలలో పెద్దఎత్తున పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి చేసుకుంది. ఆంధ్రప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. అందువల్లనే ఆంధ్రప్రాంతంలో చెప్పుకోదగిన పరిశ్రమలు అభివృద్ధి కాలేదు. విజయనగరం జిల్లాలోని గరివిడి, గర్భాం, ఇనుపరాయి గనుల త్రవ్వకం, అదే జిల్లాలోని నెల్లిమర్ల జనపనార మిల్లు, విశాఖపట్టణంలోని చిట్టివలస జనపనార మిల్లు, 1933లో నిర్మాణం పూర్తి అయిన విశాఖ నౌకాశ్రయం, 1943లో ప్రారంభించిన హిందూస్థాన్ షిప్‌యార్డ్, తూర్పుగోదావరి జిల్లాలో సామర్లకోట, కాకినాడ బోట్ల నిర్మాణం, పంచదార ఫ్యాక్టరీ, పందలపాక బట్టలమిల్లు, నెల్లూరు జిల్లాలో గూడూరు, అభ్రకం నిధుల త్రవ్వకం, ఎం.ఎస్.ఎం. రైల్వేలోని ఆంధ్ర విభాగం, విజయవాడలో రెండు సిమెంటు ఫ్యాక్టరీలు, కొన్ని బియ్యం మిల్లులు మాత్రమే చెప్పుకోదగ్గ పరిశ్రమలు.

హైదరాబాద్ రాష్ట్రం 'ఇండస్ట్రియల్ ట్రస్ట్ ఫండ్' అనే సంస్థను ఏర్పరచి దాని యాజమాన్యం క్రింద నాలుగు బట్టల మిల్లులు, బోధన్ చక్కెర కర్మాగారం, సిర్‌పూర్ కాగిత ఫ్యాక్టరీలు, వజీర్ సుల్తాన్ సిగరేటు ఫ్యాక్టరీ రెండు సిమెంటు ఫ్యాక్టరీలు ఆల్విన్, ప్రాగాటూల్స్ ఇంజనీరింగ్ సంస్థలు, హైదరాబాద్ కెమికల్, ఫర్టిలైజర్స్ లాంటి పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. బ్రిటిష్ పెట్టుబడితో సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యాన బొగ్గు పరిశ్రమ ప్రారంభించారు.

పాశ్చాత్యదేశాలలో పారిశ్రామిక విప్లవం ప్రారంభం అవడానికి చాలా కాలం పూర్వమే భారతదేశం ప్రపంచంలో కెల్లా ప్రధానమైన పరిశ్రమాగారంగా రూపొందింది. ఆ కాలంలో భారతదేశం ప్రపంచ వాణిజ్యానికి ప్రధాన కేంద్రంగా కూడా ఉండేది. ఈ దేశం నుంచి విదేశాలకు బియ్యం, గోధుమ, పంచదార, ముడి పత్తి మాత్రమేగాక నూలు వస్త్రాలు, పట్టు వస్త్రాలు, రకరకాల విలాసవస్తువులు ఎగుమతి అవుతూ ఉండేవి. నాణ్యత కలిగిన శిల్పాలు, నిపుణులైన వృత్తి పనివారు తయారు చేసిన లోహ వస్తువులు, కొయ్యతోను, దంతంతోను చెక్కిన కళాఖండాలు, నూలుతోను, పట్టుతోను చేసిన నాజూకైన రవసెల్లాలు దేశ విదేశాలకు ఎగుమతి అయి ప్రపంచమంతటా పేరు పొందాయి. వాటికి ప్రపంచమంతటా గొప్ప గిరాకీ ఉండేది.

పద్దెనిమిదో శతాబ్దంలోని విశాఖపట్నంలో ఇరుగుడు కర్రమీద దంతపు పనిచేసిన ఎనిమిది కుర్చీలు లండన్‌లో పదహారు వేల పౌన్లకు అంటే సుమారు మూడు లక్షల రూపాయలకు అమ్ముడుపోయినట్లు బేబిన్ హెల్లియర్ తన పుస్తకంలో రాశాడు. హైదరాబాద్ సంస్థానంలోని నారాయణపేటలో నేసిన జరీబట్టలు, నాందేడ్‌లో తయారైన సన్నని మక్‌మల్ బట్టలు, దౌలతాబాద్‌లో తయారైన కాగితం నాణ్యతలో మంచి పేరు తెచ్చుకున్నాయి. ప్రపంచమంతా ప్రసిద్ధి చెందినవి వరంగల్ తివాచీలు. వీటిని 1851లో లండన్‌లోని క్రిస్టల్ ప్యాలెస్‌లో జరిగిన పారిశ్రామిక ప్రదర్శనలో ప్రదర్శించినప్పుడు అవి ప్రథమ బహుమతి గెలుచుకున్నాయి.

రాకపోకల సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు పెరగడంతో బ్రిటిష్ సరుకులు వివిధ ప్రాంతాలలో వెల్లువగా ముంచెత్తాయి. పురాతనకాలం నుంచి నిర్వహింపబడుతున్న గ్రామ పరిశ్రమలు వాటి తాకిడికి తట్టుకొనలేక మూలపడ్డాయి. ఉపాధి కోల్పోయిన వారిలో చాలామంది మారిషసు, ఫీజీ, బర్మా, దక్షిణాఫ్రికా మొదలైన దేశాలకు వలసపోయారు. నెల్లూరు జిల్లాలో లభించే మైకా, విశాఖలో లభించే మాంగనీసు యావత్తూ తమ దేశానికి తరలించుకుపోయారు. కుంఫిణీ వారి కాలంలో భారతదేశం క్రమంగా బ్రిటిషు వారికి పారిశ్రామిక ముడిసరుకులు సరఫరా చేసే వ్యవసాయక్షేత్రంగా తయారైంది.

**కాంగ్రెసు పార్టీ ఆవిర్భావం :**

బ్రిటిషు ప్రభుత్వంపై సర్వే సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతున్న సమయంలో తిరుగుబాటు పవనాలు బలంగా వీయడం సహజ పరిణామం. వైస్రాయ్ లార్డ్ లిట్టన్ (1876-80) పరిపాలనా కాలంలో భారతదేశం ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంది. 1877లో సివిల్ సర్వీసు పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల వయోపరిమితిని తగ్గించి బ్రిటిషు ప్రభుత్వం భారతీయులకు తీవ్రమైన నష్టం కలిగించింది. దీనికి నిరసనగా సురేంద్రనాథ్ బెనర్జీ బెంగాల్ సంఘాన్ని స్థాపించి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధ్వజమెత్తారు. 1877లో దేశవ్యాప్తంగా కరువు ఏర్పడినప్పుడు విక్టోరియా మహారాణిని భారతదేశపు చక్రవర్తినిగా ప్రకటిస్తూ ఆడంబరంగా ఢిల్లీలో చేసిన విందులు, వినోదాలు ఆకలితో మలమల మాడుతున్న ప్రజల పుండు మీద కారం చల్లినట్లు చేసింది. లంక్‌షైర్ వస్త్ర పరిశ్రమకు లాభాలార్జించి పెట్టే విధంగా దిగుమతి సుంకాలను తగ్గించి ప్రభుత్వం భారత వస్త్ర పరిశ్రమపై చావుదెబ్బ తీసింది. భారతదేశం యెడల బ్రిటిషు ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వచ్చిందో డా.అంబేద్కర్ మాటల్లో 19వ శతాబ్దపు మొదటి పాతిక సంవత్సరాలలో అయిదు క్షామాలు వచ్చి పది లక్షలమంది చనిపోయినట్లు అంచనా.

రెండో పాతిక సంవత్సరాలలో ఆరు క్షామాలు, యాభై లక్షల చావులు. చివరి పాతిక సంవత్సరాలలో 18 క్షామాలు, కోటి యాభై లక్షల నుండి 2 కోట్ల 60 లక్షల మధ్యలో చనిపోయినవారి సంఖ్య ఉంటుందని అంచనా. బ్రిటిషు ప్రభుత్వం వచ్చిన తరువాత శాంతి భద్రతలు మెరుగు కావచ్చు. అయితే మనం బ్రతికేది శాంతి భద్రతలమీద కాదు. గుప్పెడు మెతుకుల మీద అని ఆయన వ్యాఖ్యానించారు. 'బ్రిటిష్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఆ పరిస్థితులు చక్కబడవు' అని డా.అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

1885 డిసెంబరు 28వ తేదీన బొంబాయిలోని గోకుల్‌దాస్ తేజ్‌పాల్ సంస్కృత కళాశాల ఆవరణలో బ్రిటన్‌కు చెందిన ఉద్యోగి (రిటైర్డు) అలెన్ ఆక్టేవియన్ హ్యూమ్ తన భారత మిత్రులతో కలిసి కాంగ్రెసు కమిటీని స్థాపించాడు. కాంగ్రెసు మొదటి సమావేశానికి బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఉమేష్‌చంద్ర బెనర్జీ అధ్యక్షుడయ్యాడు. ఇతని పేరును మహారాష్ట్రకు చెందిన తెలంగ్ ప్రతిపాదించగా, మద్రాసుకు చెందిన సుబ్రహ్మణ్య అయ్యర్ బలపరిచాడు. ఈ విధంగా కాంగ్రెసు పుట్టుకతోనే అఖిల భారత సంస్థగా రూపొందింది. పాశ్చాత్య విజ్ఞానం ద్వారా ఆవిర్భవిస్తున్న నూతన శక్తిని బయటపెట్టడానికి ఒక నిరపాయకమైర కవాటం బ్రిటిషువారికి అవసరమైనది. విజ్ఞుడైన హ్యూమ్ కాంగ్రెసు సంస్థని స్థాపించి ఆ పని చేయగలిగాడు. లిట్టన్ తరువాత వైస్రాయ్‌గా వచ్చిన డఫ్రిన్ కాంగ్రెస్‌ను భారతీయులను అదుపుచేయడానికి రూపొందించిన అద్భుతనిరసన శకటంగా పేర్కొన్నాడు. ఆ రోజుల్లో కాంగ్రెసు పార్టీ స్థానం బ్రిటిషు ప్రభుత్వానికి విన్నపాలు పంపించే వేదిక మాత్రమే.

కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమంలో ఆంధ్రుల పాత్ర మొదటినుంచి అతి కీలకమైనది. మద్రాసు నుంచి పి.ఆనందాచార్యులు, మచిలీపట్నం నుంచి వెంకట సుబ్బారావు పంతులు, కడప నుంచి ఎం.నాగేశ్వరరావు ప్లీడరు, అనంతపురం నుంచి కేశవపిళ్లై కాంగ్రెసు మొదటి సమావేశానికి ప్రతినిధులుగా హాజరైనారు.

డెబ్బయి ఇద్దరు సభ్యులతో మొలకెత్తిన కాంగ్రెసు పార్టీ అతిత్వరలో మహావృక్షమైంది. 1886లో జరిగిన సమావేశంలో 408 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. 1888 నాటికి దీని సభ్యత్వం 1248కి పెరిగింది. 1889లో బొంబాయిలో జరిగిన కాంగ్రెసు సమావేశానికి 1889 మంది సభ్యులు మాత్రమే పాల్గొన్నారు. సంవత్సరమూ సంఖ్య, సభ్యుల సంఖ్య ఒకటి కావడం ఇందులో విశేషం.

కులమత విభేదాలు లేకుండా కాంగ్రెస్ విస్తరించింది. 1888లో అలహాబాద్‌లో జరిగిన కాంగ్రెసు సమావేశానికి జార్జి య్యూల్, 1889లో బొంబాయి సమావేశానికి

విలియం వెడర్‌బర్న్, 1884లో మద్రాసు సమావేశానికి ఆల్ఫ్రెడ్ వెబ్, 1904లో జరిగిన బొంబాయి సమావేశానికి హెన్రీ కాటన్ అధ్యక్షులయారు. అలాగే ముస్లింలు కూడా కాంగ్రెసు అధ్యక్షులయ్యారు. 1887లో బద్రుద్దీన్ త్యాబ్జీ, 1910లో ముజ్రల్ హక్, 1914లో సయ్యద్ మహమ్మద్, 1927లో డా.అన్సారీ, 1923లో మహమ్మద్ అలీ, 1940 నుండి 1945 వరకు మౌలానా అబుల్ కలాం అజాద్ అధ్యక్షులైనారు.

ఈ పార్టీ మొదటి సమావేశాలను బట్టి ఇది ఆవిర్భవించిన ఇరవై ఐదేళ్ళలో రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్యంతో హోరాహోరీగా పోరాడగలుగుతుందని గానీ, అటు పిమ్మట మరో ఇరవై ఐదేళ్ళలో స్వరాజ్యమే సాధిస్తుందని కానీ ఎవరూ ఊహించలేదు. 1912 గ్రిస్మిసులో బంకిపూర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాలకు మొదటిసారి హాజరైన జవహర్‌లాల్ నెహ్రూకు 'నలగని కోట్లు, ట్రవుజర్లు వేసుకొని వచ్చిన ఇంగ్లీష్ భాషా పరిజ్ఞానంకలిగిన పైతరగతి మనుషుల వ్యవహారం'లాగా కనిపించింది. ఈ పార్టీ కార్యకలాపాలు సమావేశాలకు, తీర్మానాలకు మాత్రమే పరిమితమై ఉండేవి. కాంగ్రెసు పార్టీలోని సమర్థులైన వారిని బ్రిటిషు ప్రభుత్వం హైకోర్టు న్యాయమూర్తులుగానో, కార్యనిర్వాహకవర్గ సభ్యులుగానో నియమించేది. మరి కొందరిని సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నిక చేసేది. రాయబహదూర్, రావుబహదూర్ బిరుదులతో సత్కరించేది. కాంగ్రెసును పటిష్టపరచిన తొలి నాయకులలో హ్యూమ్‌తో పాటు దాదాభాయ్ నౌరోజీ, ఫిరోజ్‌షా మెహతా, సురేంద్రనాథ్ బెనర్జీ, గోపాలకృష్ణ గోఖలే ముఖ్యులు.

1885లో అవతరించినప్పటినుంచి కాంగ్రెసు కేంద్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ శాసనసమితుల సభ్యుల సంఖ్యను పెంచాలని సూచిస్తూ వచ్చింది. ఆ రోజులలో పార్లమెంటు సభ్యులను అసెంబ్లీల సభ్యులే ఎన్నుకునేవారు. శాసనసమితుల విధులను పెంచాలని కూడా కాంగ్రెసు కోరింది. నౌరోజీ, మెహతా, సయానీ, గోఖలే మొదలైన నాయకుల ప్రజ్ఞాపాటవాలు పార్లమెంటు సభల్లోనే బహుముఖంగా విస్తరించాయి. పార్లమెంటుకు 1895లో ఎన్నికైన సర్ ఫిరోజ్‌షా మెహతా ప్రభుత్వం అనుసరిస్తున్న తీర్మానాలను తీవ్రంగా విమర్శించి, పార్లమెంటు చరిత్రలోనే ఒక కొత్త సాంప్రదాయం సృష్టించారు. 1890లో కలకత్తా కాంగ్రెసు సమావేశానికి అధ్యక్షుడైన మెహతా కాంగ్రెసు పార్టీ మితవాదుల ఆధీనంలో ఉన్నంతవరకు దానికి శాసనకర్తగా ఉండేవాడు. తొలి కాంగ్రెసు అధ్యక్షులంతా ఆయన సలహా మీద ఎన్నికైనవారే.

1886లో కలకత్తా కాంగ్రెసు మహాసభకు మొదటిసారి అధ్యక్షుడైన దాదాభాయి నౌరోజీ కాంగ్రెస్ పితామహుని కింద లెక్క. ఆయన అజాతశత్రువు లాంటి వారు. బ్రిటిష్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Andhra+Pradesh+Congress+Charitra**

* * *